# BVRIT HYDERABAD

College of Engineering for Women

Induction Day Celebrations - 15.07.2018

## మహిళలు విద్యావంతులైతే కుటుంబం అంతా విద్యావంతులే







**మన తెలంగాణ/ బాచుపల్లి :** మహిళలు విద్యావంతులైతే కుటుంబం అంతా విద్యావంతులవుతారని బివిఆర్ఐటి మహిళ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె.వి.విష్ణురాజు అన్నారు. ఆదివారం బాచుపల్లిలోని బివిఆర్ఐటి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రథమ సంవత్సరం విద్యార్థినిలకు అవగాహన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతికత వేగవంతంగా మారుతుందని, అందుకు అనుగుణంగా విద్యలో మార్పులు జరుగాలని సూచించారు. విద్యార్థులకు సృజనాత్మకత ఎంతో అవసరమని, ప్రాజెక్టులు చేసే సమయంలో ఉపయోగపడుతాయని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస సుందర్‌రాజన్ మాట్లాడుతూ ఈ కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నూతన కోర్సులు బోధిస్తామని తెలిపారు. అనంతరం నూతన విద్యార్థినీలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎన్.సునీత, విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మన హైదరాబాద్ Mon, 16 July 2018
epaper.manatelangana.news/c/30379403

## 'బీవీఆర్ఐటీ'లో ఓరియెంటేషన్ డే

జగద్గిరిగుట్ట: బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో ఆదివారం మొదటి సంవత్సరం విద్యార్థినులకు ఓరియెంటేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ విష్ణురాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు అయితే కుటుంబం అంతా విద్యావంతులు అవుతారని పేర్కొన్నారు. డైరెక్టర్ డా. శ్రీనివాస సుందర్ రాజన్, ప్రిన్సిపాల్ డా. కేవీఎన్ సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.




విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతున్న చైర్మన్ విష్ణురాజు

సాక్షి Mon, 16 July 2018
epaper.sakshi.com/c/30379056

# మహిళలు విద్యావంతులైతే కుటుంబం అంతా విద్యావంతులవుతారు: విష్ణురాజు

**నిజాంపేట, పేట్‌బషీరాబాద్, జులై 15 ప్రభాతవార్త:** మహిళలు విద్యావంతులైతే కుటుంబం అంతా విద్యావంతులవుతారని బీవీఆర్‌ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ కేవి విష్ణురాజు అన్నారు. ఆదివారం బాచుపల్లిలోని బీవీఆర్‌ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఓరియెంటేషన్ డే వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా విష్ణురాజు మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతికత వేగవంతంగా మారుతుందని, అందుకు అనుగుణంగా విద్యలో మార్పులు జరగాలని సూచించారు. విద్యార్థులకు సృజనాత్మకత ఎంతో అవసరమని, అవి ప్రాజెక్టులు చేసే సమయంలో ఉపకరిస్తాయని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీనివాససుందర్‌రాజన్ మాట్లాడుతూ ఈకళాశాల మిగతా కళాశాలలో విభిన్నమని ఇక్కడ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, కొత్త కోర్సుల కలవని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎన్ సునీత, నూతన విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




నూతన విద్యార్థినిలకు బహుమతులు అందజేస్తున్న కేవి విష్ణురాజు

హైదరాబాద్ వార్త Mon, 16 July 2018
epaper.vaartha.com/c/30379273

# బీవీఆర్ఐటీ కళాశాలలో ఓరియంటేషన్ డే వేడుకలు



విద్యార్థినికి బహుమతిని అందజేస్తున్న విష్ణురాజు

దుండిగల్, జులై15(నమస్తేతెలంగాణ): నగరశివారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండల కేంద్రంలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో 'ఓరియంటేషన్ డే' (అవగాహణ దినోత్సవం) ఆదివారం ఘనంగా జరిగింది. కళాశాల చైర్మన్ కేవీఎన్ విష్ణురాజు ముఖ్యఅతిథిగా పాల్గొని తమ కళాశాల ప్రత్యేకతలు, విద్యావిధానం, నడవడికలను మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా మహిళలు విద్యావంతులైతేనే వారి కుటుంబం, తద్వారా దేశం బాగుపడుతుందన్నారు. ప్రస్థుతం సాంకేతిక రంగం వేగంగా మారుతుందని, అందుకు అణుగుణంగా విద్యలో మార్పులు జరుగాలని సూచించారు. విద్యార్థులకు సృజనాత్మకత ఎంతో అవసరమని, ప్రాజేక్టుల సమయంలో అవి ఎంతో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాస సుందరరాజన్, ప్రిన్సిపల్ డా,కేవీఎన్ సునీతలతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


హాజరైన విద్యార్థులు,వారి తల్లిదండ్రులు

Mon, 16 July 2018
epaper.ntnews.com/c/30379101

# విద్యార్థులకు సృజనాత్మకత అవసరం

**నవతెలంగాణ-దుండిగల్**

నేడు సాంకేతికత వేగంవంతంగా మారుతుంనందున విద్యార్థులకు సృజనాత్మకత ఎంతో అవసరమని బీవీఆర్ ఐటీ కళాశాల చైర్మన్ కెవి.విష్ణురాజు అన్నారు. ఆదివారం బాచుపల్లి మండలం బాచుపల్లి గ్రామ పరిధిలోని బీవీఆర్ ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే కుటుంబం అంతా విద్యావంతులవుతారని తెలిపారు. అనంతరం నూతన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.






**హాజరైన విద్యార్థి తల్లిదండ్రులు**


Mon, 16 July 2018
epaper.navatelangana.com/c/30379535